RNI-TELTEL/2017/72695

# శుభ తెలంగాణ

13 జనవరి 2023

శుక్రవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :314

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## పేదల రాజ్యం కోసమే మా పోరాటం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):**సీఎం కేసీఆర్ ఎనిమి దేళ్లుగా గ్రామ పంచా యతీల అభివృద్ధికి నిధులివ్వడంలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరో పించారు. సర్పంచుల నిధులు ఎత్తుకెళ్లిన దొంగ అని విమర్శించారు. కేంద్ర నిధులను రాష్ట్ర సర్కారు దారి మళ్లిస్తోందని మండిపడ్డ ఆయన.. అభివృద్ధిపై చర్చకు కేసీఆర్ సిద్ధమా అని సంజయ్ సవాల్ విసిరారు. రాష్ట్రానికి 2,40,000 ఇళ్లను ఇచ్చిన కేంద్రం, నిధులు ఇచ్చేందుకు సైతం సిద్ధంగా ఉందని చెప్పారు. పేదలకు

వివరాలు 2లో..



# ఎత్తర తెలంగాణ జెండా మన దేశం నిండా!

- మత విద్వేషం చెల్లదిక.. బీజేపీ వివక్ష సాగదిక.. ఈ గడ్డ నుంచే వెలుగువీచిక
- 8 ఏండ్ల కింద ఎట్లుండె తెలంగాణ.. ఇప్పుడెట్లున్నది
- మనమే కాదు, ఇరుగు పొరుగు వాళ్లూ బాగుండాలె
- పుష్కలంగా నీళ్లున్నా వాడుకోలేని దౌర్భాగ్యం మనది
- ఉద్యోగాలు, కరెంటు ఇవ్వరు.. ఉపన్యాసాలే ఇస్తరు
- ఉపేక్షిస్తే, మత పిచ్చిగాళ్లు తాలిబన్ల రాజ్యంగా చేస్తరు
- అశాంతి, అల్లర్లతో దేశానికి పెట్టుబడులు వస్తాయా?
- కేంద్రం తీరుతో తెలంగాణకు మూడు లక్షల కోట్ల నష్టం
- ఢిల్లీలో మంచి ప్రభుత్వం ఉంటేనే రాష్ట్రాలకు మేలు
- అందుకే దేశం కోసం ఖమ్మంలో 18న భారీ సభ
- మహబూబాబాద్, కొత్తగూడెం సభల్లో సీఎం కేసీఆర్
- రెండు జిల్లాల్లో నూతన సమీకృత కలెక్టరేట్ల ప్రారంభం

కృష్ణా జలాల వివాదం పరిష్కరించటానికి 2004లో కేంద్రం ట్రిబ్యునల్ వేసింది. ఈరోజు వరకు ఉలుకూ పలుకూ లేదు. ఆ జడ్జిగారిని నలుగురు పట్టుకొచ్చి చెయిర్‌లో కూర్చోపెడ్తరు. 20 ఏండ్లు గడిచినా వాదనలే జరగకపోతే ఇక తీర్పులు ఎప్పుడు రావాలె? కేటాయింపులు ఎప్పుడు జరగాలె? ప్రాజెక్టుల డిజైన్లు ఎప్పుడు కావాలె? వాటికి అనుమతులు, క్లియరెన్స్‌లు ఎప్పుడు రావాలె? ప్రాజెక్టు నిర్మాణం ఎప్పుడు జరగాలె? నీళ్లు ఎన్నడు రావాలె?

వివరాలు 2లో..

8 ఏండ్లలో రాష్ట్ర జీఎస్‌డీపీని రూ.6 లక్షల కోట్ల నుంచి రూ.11.5 లక్షల కోట్లకు మనం పెంచుకున్నం. తెలంగాణ కష్టపడిన స్థాయిలో కేంద్రం పనిచేసి ఉంటే.. ఈ రోజు రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.14.5 లక్షల కోట్లు ఉంటుండె. కానీ కేంద్రం అసమర్థ, దుర్మార్గపూరిత విధానాల వల్ల ఒక్క తెలంగాణే 3 లక్షల కోట్లు నష్టపోయింది. మరి దేశం ఎంత నష్టపోయినట్టు?

ఇన్నేండ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా ఈ దేశం ఇట్లా ఎందుకున్నదో ఆలోచించండి. దేశంలో ప్రస్తుతం ఏం జరుగుతున్నదో ఆలోచించండి. ఇండ్లల్లో, గ్రామాల్లో, బస్తీల్లో పెద్దలతో చర్చ పెట్టండి. 10 నిమిషాలు కేటాయించి.. కేసీఆర్ చెప్తున్నదాంట్లో నిజమెంతో ఆలోచించండి. మీ తోటివారికి అవగాహన కల్పించండి. అదే చైతన్యశీలత. దీపంతో దీపం వెలిగించినట్టు చైతన్యవంతమైన సమాజం అప్పుడే తయారవుతుంది.



## తెలంగాణ బిజినెస్ ఫ్రెండ్లీ



- మా పెట్టుబడుల్లో రాష్ట్రానికి కీలక స్థానం..
- టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ వెల్లడి
- పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ
- టీసీఎస్‌ను వరంగల్‌కు విస్తరించండి
- ఐటీ, పరిశ్రమల మంత్రి కేటీఆర్ వినతి
- బయ్యారంలో స్టీల్ ప్లాంట్ పెట్టండి
- జేఎస్‌డబ్ల్యూ ఎండీ సజ్జన్‌కు సూచన
- హెచ్‌యూఎల్, ఆర్పీజీ గ్రూప్‌లతో భేటీ
- తెలంగాణ రాష్ట్రం అద్భుత ప్రగతి సాధిస్తున్నది..రాష్ట్ర బిజినెస్ పాలసీలు బాగున్నాయి. భవిష్యత్తు పెట్టుబడుల్లో తెలంగాణకు ప్రాధాన్యమిస్తాం.

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో వ్యాపార నిర్వహణ అత్యంత సులువు అని, భవిష్యత్తులో టాటా కార్యకలాపాల విస్తరణలో రాష్ట్రానికి కీలక స్థానం కల్పిస్తామని టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ అన్నారు. తెలంగాణలోని వివిధ రంగాల్లో టాటా గ్రూప్ పెద్ద ఎత్తున కార్యకలాపాలను నిర్వహిస్తున్నదని చెప్పారు. గురువారం ముంబైలో పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కే తారకరామారావు

వివరాలు 2లో..



## ఇంద్ర భవనంలా కలెక్టరేట్లు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** గతంలో కలెక్టరేట్ భవనాల్లో అరకొర వసతులు ఉండేవి. టాయిలెట్స్ కూడా సరిగా ఉండేవి కావు. వినతులు ఇచ్చేందుకు వచ్చే ప్రజలు కూర్చునేందుకు సరిపడా కుర్చీలు కూడా ఉండేవి కావు. అధికారులతోపాటు కలెక్టరేట్లకు వచ్చే ప్రజలు ఎన్నో అవస్థలు పడటం చూశాను. ప్రస్తుత కలెక్టరేట్లు ఇంద్ర భవనంలా ఉన్నాయి. విశాలమైన స్థలంలో చక్కటి భవన సముదాయాలు, విశాలమైన కార్యాలయ గదులను నిర్మించారు. ప్రభుత్వం ఇంత మంచి కలెక్టరేట్లను నిర్మించడం వలన ఉద్యోగులు ఆహ్లాదకర వాతావరణంలో బాగా పని చేస్తారన్న

వివరాలు 2లో..

## వర్చువల్‌గా 'వందేభారత్' ప్రారంభం

### 15న జెండా ఊపి ప్రారంభించనున్న ప్రధాని

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సికింద్రాబాద్–విశాఖపట్నం మధ్య నడువనున్న వందేభారత్ రైలును సంక్రాంతి రోజున ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. 15న ఉదయం 10 గంటలకు వర్చువల్‌గా జెండా ఊపి రైలును ప్రారంభిస్తారని బీజేపీ వర్గాలు గురువారం వెల్లడించాయి. వందేభారత్ సిరీస్ రైళ్లలో ఇది ఎనిమిదోది. ఈ రైలు వరంగల్ వరకు వెళ్లి వస్తుంది. సికింద్రాబాద్‌లో జరిగే కార్యక్రమంలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పాల్గొననున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమైన తర్వాత ట్రైల్ రన్‌గా అక్కడి నుంచి వరంగల్‌కు బయలుదేరుతుందని రైలు దక్షిణ మధ్య రైల్వే జోన్ అధికారులు వెల్లడించారు. తిరిగి వరంగల్ నుంచి సికింద్రాబాద్‌కు చేరుకుంటుందని చెప్పారు. కాగా, వందే భారత్ రైలును ఈ నెల 19న సికింద్రాబాద్‌లో ప్రధాని ప్రారంభించాల్సి ఉండగా, వాయిదా పడింది.



**రాళ్ల దాడి నిందితుల అరెస్ట్**

వందే భారత్ ట్రైన్‌పై బుధవారం రాళ్ల దాడికి పాల్పడ్డ ముగ్గురు నిందితులను విశాఖ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ట్రైన్

వివరాలు 2లో..

## రాష్ట్రంలో ఫస్ట్ టిక్కెట్ వాళ్లకే



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** :టీ టీడీపీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కాసాని జ్ఞానేశ్వర్ పార్టీ బలోపేతంపై ఫోకస్ పెట్టారు. అన్ని జిల్లాల్లోనూ క్యాడర్ బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించిన కాసాని .. ఫిబ్రవరి మొదటి వారంలో నిజా మాబాద్ లోనూ భారీ పబ్లిక్ మీటింగ్ కు ప్లాన్ చేస్తున్నారు. అం తేకాదు.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తొలి టిక్కెట్ ఏ సామా జిక వర్గానికి ఇస్తారో ముందుగానే స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ తొలి టికెట్

వివరాలు 2లో..

## మోదీ పర్యటనలో సెక్యూరిటీ వైఫల్యం..

- హుబ్బళిలో ప్రధాని మోదీ రోడ్ షో
- మోదీకి పూలమాల వేయడానికి యత్నించిన యువకుడు
- పక్కకు తీసుకెళ్లిన భద్రతా సిబ్బంది



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** :ప్రధాని మోదీ కర్ణాటకలో పర్యటిస్తున్నా రు. ఈ సం దర్భంగా భద్రతా వైఫల్యం చోటుచే సుకుంది. హుబ్బళీలో మోదీ రోడ్ షో నిర్వహిస్తుండగా రోడ్డు పక్కనున్న బ్యారికేడ్లను దూకిన

వివరాలు 2లో..

## బీజేపీ,బీఆర్ఎస్ ముక్త్ తెలంగాణ కావాలి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సీఎం కేసీఆర్ తన స్వార్థ రాజకీయాలకు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టి తెలంగాణను నిలువునా ముంచాడని వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఎంతో మంది ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రక్తం చిందించి పోరాడి సాధించుకున్న

వివరాలు 2లో..

# ఎత్తర తెలంగాణ జెండా మన దేశం నిండా!

**హైదరాబాద్:** చీకట్లు కమ్మిన దేశంలో చైతన్యజ్యోతిని వెలిగించాలని, ఆ వెలుగు వీచిక తెలంగాణ నుంచే ప్రసరించాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అన్నారు. ప్రజలందరూ అందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎక్కడినుంచో ఓ వెలుగుదివ్వె, ఓ చైతన్య జ్యోతి వెలగకపోతే.. ఈ దేశం అంధకారంలోనే ఉండిపోతదని చెప్పారు. మతపిచ్చిగాళ్ల నుంచి దేశాన్ని రక్షించుకోవాలని, లేదంటే తాలిబన్ రాజ్యం తీసుకొస్తారని ఆయన హెచ్చరించారు. సమాజాన్ని చీల్చే కుట్రలను ప్రజలు అడ్డుకోవాలని, ఆ పోరాటం తెలంగాణ గడ్డ నుంచే మొదలుకావాలని సీఎం కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. దేశ రక్షణ కోసం ఈ నెల 18న ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, దీనికి చాలామంది ముఖ్యమంత్రులు, రాజకీయ ప్రముఖులు వస్తున్నారని చెప్పారు. యువత, బుద్ధిజీవులు, ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. మహబూబాబాద్, కొత్తగూడెం జిల్లాలో నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్ సముదాయాలను గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. సీఎం ప్రసంగం ఆయన మాటల్లోనే..

**దారిదీపం తెలంగాణే..**

యువకులు, విద్యాధికులు, ఆలోచనాపరులు అందరూ ఆలోచించాలని కోరుతున్న. దేశంలో స్థాపిత విద్యుచ్ఛక్తి 4.10 లక్షల మెగావాట్లు. ఏ ఒక్కరోజు కూడా 2.10 లక్షల మెగావాట్ల విద్యుత్‌ను ఈ దేశం వాడలేదు. మన పొరుగునే ఉన్న ఛత్తీస్‌గఢ్, ఒడిశాలో 99వేల మెగావాట్ల హైడ్రో, థర్మల్ పవర్‌ప్లాంట్లు స్విచ్ వేస్తే వెలగడానికి సిద్ధంగా ఉన్నాయి. అయినా రకరకాల వివాదాలు పెట్టి, వాటిని స్ట్రెస్డ్ అస్సెట్స్ అని చెప్పి.. పార్లమెంట్‌కు రిపోర్టులు ఇస్తున్నరు. ఈ దుస్థితి ఇట్లనే కొనసాగాల్నా? ఇవాళ తెలంగాణలో తప్ప యావత్ దేశంలో ఏ రాష్ట్రంలోనూ చివరికి ప్రధానమంత్రి సొంతరాష్ట్రం గుజరాత్‌లోనూ 24 గంటల కరెంటు ఇచ్చే పరిస్థితి లేదు. మంచినీళ్లు ఇయ్యరు. సాగునీళ్లు ఇయ్యరు. కరెంటియ్యరు. ఉద్యోగాలియ్యరు? మరేమిస్తరు? ఉపన్యాసాలా? అవి కూడా ఎన్ని రోజులు వినాలె. అందుకే అందరినీ ప్రార్థిస్తున్న. ఈ దేశంలో ఆలోచనా సరళి మారాలె. ఎన్నికల్లో పార్టీలు గెలుస్తున్నయ్. నాయకులు గెలుస్తున్నరు? ఎన్నికల్లో అది సరైన పంథా కాదు. ఎన్నికల్లో గెలవాల్సింది పార్టీలు కాదు, ప్రజలు. వారి అభిప్రాయాలు గెలవాలి. ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు తూచా తప్పకుండా నెరవేరాలె. నిజమైన పరిపూర్ణమైన ప్రజాస్వామ్య ప్రక్రియ రానంతవరకూ ఈ దేశంలో ఇవే ఉపన్యాసాలు, సొల్లు పురాణాలు, కాలక్షేపాలు.. ఇవే ఉంటయ్ తప్ప న్యాయం జరగదు. అందుకే అందరినీ ప్రార్థించేది ఒక్కటే. రాబోయే రోజుల్లో ఈ దేశాన్ని మనందరం రక్షించుకోవాలంటే.. మేధావులు ఎక్కువగా ఉన్న ఈ నేల నుంచే, పోరాటాల గడ్డ అయిన తెలంగాణ నుంచే విజ్ఞాన వీచికలు భారతదేశమంతటా ప్రసారం కావాలె. అందులో భాగంగానే చాలామంది ముఖ్యమంత్రులు, పెద్దలు 18వ తేదీన ఖమ్మం రాబోతున్నరు. మీరందరూ పెద్ద ఎత్తున తరలిరావాలె. దేశాన్ని రక్షించుకునేందుకు నడుంకట్టాలె. మనం బాగుంటే సరిపోదు. అందరూ బాగుండాలని కోరుకోవాలె. తెలంగాణలో అందరినీ కడుపులో పెట్టుకుని ఎట్ల చూసుకుంటున్నమో, అదే పద్ధతిలో మరింత ముందుకు పోదాం.

తెలంగాణ వచ్చినప్పుడు మన తలసరి ఆదాయం రూ.87 వేలు. ప్రస్తుతం అది రూ.2.75 లక్షలు. జీఎస్‌డీపీ రూ.5 లక్షల కోట్ల నుంచి ఈరోజు రూ.13 లక్షల కోట్లకు ఎగబాకింది. దేశంలోనే తలసరి విద్యుత్తు వినియోగంలో నంబర్‌వన్ స్టేట్ తెలంగాణ.

**కర్ఫ్యూలు, ఫైరింగ్‌లతో పరిశ్రమలు వస్తాయా?**

ప్రగతిశీల విధానంతో.. ప్రజలందరూ మావాళ్లే అనుకొని, ఈ గడ్డ మీద పుట్టిన ప్రతి బిడ్డా మా బిడ్డే అనుకొని అందరినీ కడుపులో పెట్టుకొని కాపాడేదే గొప్ప పార్టీ, గొప్ప ప్రభుత్వం అయితది. కానీ ప్రజలను విడదీసి, చీల్చి, మతచిచ్చు పెట్టి, కులాల కుంపట్లు పెట్టి ద్వేషం రగిలిస్తే.. చివరికి ఎవరిని దహించి వేస్తాయి? జాతి జీవనాడి కలుషితం కాదా? దేశం అశాంతికి లోనైతే, అందరం తాలిబాన్లలాగా తయారైతే పెట్టుబడులు వస్తాయా? ఉద్యోగాలు వస్తాయా? ఉన్న పరిశ్రమలు నిలబడి ఉంటయా? అశాంతి చోటు చేసుకుంటే కర్ఫ్యూలు, లాఠీచార్జ్‌లు, ఫైరింగ్ లాంటి వాతావరణం ఏర్పడితే ఏమైతది? సమాజం ఎంత భ్రష్టుపట్టి పోతది? ఈ రోజు దేశంలో ఏం జరుగుతున్నదో చూస్తున్నరు. దుష్ట పన్నాగాలు, దుర్మార్గ యత్నాలు ఎన్ని జరుగుతున్నయో గమనిస్తున్నారు. నేను చెప్పే ఈ విషయాలపై ఇండ్లల్లో, గ్రామాల్లో, బస్తీల్లో పెద్దలతో చర్చపెట్టండి. 10 నిమిషాలు కేటాయించి.. కేసీఆర్ అన్నది ఎంతవరకు నిజం? ఆలోచించండి. అందరూ అట్ల ఆలోచిస్తే దేశానికి ఎంతోమేలు జరుగుతది. దీపంతో దీపం వెలిగించినట్టు చైతన్యవంతమైన సమాజం తయారైతది. తెలంగాణ వరకు మనం బాగున్నం అనుకుంటే కుదరదు. యువకులు అప్రమత్తతతో ఉండాలి. తెలివిగా ఆలోచించాలి. మేధావులు చర్చకు పెట్టాలి. బాధ్యత గల నేతగా దేశం బాగుపడాలనే ఆకాంక్షతో, చెడిపోకూడదనే ఆవేదనతోనే ఈ మాట చెబుతున్నాను. ఎవరినో వ్యతిరేకించి చెప్పడంలేదు. ఉన్న వాస్తవాలే మీ ముందుట పెడుతున్న. మనం ఎంత బాగుపడినా కేంద్రంలో మంచి ప్రభుత్వం ఉంటేనే మనకు మంచి జరుగుతుంది. ఢిల్లీలో సంపూర్ణ అభివృద్ధికాముక ప్రభుత్వం ఉంటేనే, పక్షపాత వైఖరిలేని ప్రభుత్వం ఉంటేనే అక్కడ పని జరిగే అవకాశం ఉంటది. దేశం బాగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటది. దేశ అభివృద్ధిలోనే మన అభివృద్ధి ఇమిడి ఉంటది. దేశానికి ఒక వెలుగుబాట చూపెట్టే అద్భుతమైన వెలుగు వీచిక మన తెలంగాణ నుంచే ప్రసరించాలె. అందులో మీరందరూ భాగస్వాములు కావాలి. గతంలో ఏ కార్యక్రమం తీసుకున్న మీరు అద్భుతంగా సహకరించారు. ఇది ఇలాగే కొనసాగాలి.

ఇవాళ తెలంగాణలో తప్ప యావత్ దేశంలో ఏ రాష్ట్రంలోనూ చివరికి ప్రధానమంత్రి సొంతరాష్ట్రం గుజరాత్‌లోనూ 24 గంటల కరెంటు ఇచ్చే పరిస్థితి లేదు. మంచినీళ్లు ఇయ్యరు. సాగునీళ్లు ఇయ్యరు. కరెంటియ్యరు. ఉద్యోగాలియ్యరు? మరేమిస్తరు? ఉపన్యాసాలా?

**నీళ్లున్నా.. వాడుకోలేని దుస్థితి**

ఈ దేశంలో నీటియుద్ధాలు జరుగుతున్నాయి. కావేరి నది మీద కర్ణాటక, తమిళనాడు.. రావి, బియాస్ నదుల మీద పంజాబ్, హర్యానా, రాజస్థాన్ ఎందుకు కొట్లాడుతున్నయ్. నీళ్లు లేకనా? దేశంలో నీటిలభ్యత లేకనా? ప్రపంచంలో అత్యధికంగా వ్యవసాయ అనుకూల భూమి ఉన్న దేశం భారత్ మాత్రమే. అమెరికా మనకన్నా రెండున్నర రెట్లు అధికంగా ఉంటది. కానీ వ్యవసాయానికి అనుకూలంగా 29 శాతం భూమే ఉన్నది. చైనా భారత్ కన్నా ఒకటిన్నర రెట్లు ఎక్కువ ఉన్నా.. వ్యవసాయ అనుకూలభూమి 16 శాతం మాత్రమే. అదే మనదేశం అలాకాదు. 36 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణముంది. అంటే 83 కోట్ల ఎకరాలు. ఇందులో అద్భుతమైన పంట పండే మాగాణం 41 లక్షల ఎకరాలు. సముద్రతీర, సమతల, అతిశీతల ప్రాంతాలుగా మూడు రకాలైన వ్యవసాయ అనూకూల వాతావరణ స్థితులు ఉన్నాయి. అద్భుతమైన సూర్యకాంతి, జలసంపద ఉండే దేశం మనది. 139 కోట్ల మానవసంపద ఉన్నది. దేశంలో ఏడాదికి లక్షా 40 వేల టీఎంసీల వర్షం కురుస్తది. అందులో 70 వేల టీఎంసీలు ఆవిరైపోతే.. 70 వేల టీఎంసీలు కృష్ణా, గోదావరి, నర్మదా, గంగా, యమున వంటి నదుల్లో ప్రవహిస్తాయి. ఇందులో దేశం వాడుతున్నది కేవలం 20 వేల టీఎంసీలు మాత్రమే. మిగిలిన 50 వేల టీఎంసీలు సముద్రంపాలైపోతున్నది. మరెందుకు నీటియుద్ధాలు జరుగుతున్నాయి? దుర్మార్గమైన కేంద్రప్రభుత్వ విధానాల వల్ల, పనికిమాలిన వాటర్ పాలసీల వల్ల ఈ దుస్థితి ఏర్పడుతున్నది. రాష్ట్రాల జుట్లు ముడేసి, తగువులు పెట్టి కేంద్రం ప్రేక్షకపాత్ర వహించడం వల్లే. ఆనాటి నుంచి ఈ నాటి వరకు కాంగ్రెస్, బీజేపీ ఎవడు పాలించినా ఇదే దుస్థితి.

**ప్రాజెక్టులు కట్టేదెప్పుడు.. నీళ్లు ఇచ్చేదెప్పుడు ?**

మన రాష్ట్రంలోనే కృష్ణా జలాల వివాదం పరిష్కరించటానికి 2004లో ట్రిబ్యునల్ వేసింది. ఈరోజు వరకు ఉలుకూ పలుకూ లేదు. అతీగతీ లేదు. ఆ జడ్జిగారిని నలుగురు పట్టుకొచ్చి చెయిర్‌లో కూర్చోపెడ్తరు. ఆయన ఎప్పుడు చెప్తడో.. ఎప్పుడు ట్రిబ్యునల్ తీర్పు వస్తదో? 20 ఏండ్లు గడిచినా వాదనలే జరుగకపోతే ఇక తీర్పులు ఎప్పుడు రావాలె? కేటాయింపులు ఎప్పుడు జరగాలె? ప్రాజెక్టుల డిజైన్లు ఎప్పుడు కావాలె? వాటికి అనుమతులు, క్లియరెన్స్‌లు ఎప్పుడు రావాలె? ప్రాజెక్టు నిర్మాణం ఎప్పుడు జరగాలె? నీళ్లు ఎన్నడు రావాలె? ఇదేనా భారతదేశం? 50 వేల టీఎంసీల నీళ్లు వృథాగా సముద్రంపాలవుతుంటే, దేశంలో మంచినీళ్లు ఇచ్చేందుకు కూడా గతి లేదా? 75 ఏండ్ల స్వతంత్ర భారతంలో ప్రజలకు మంచినీళ్లు ఇచ్చే శక్తికూడా మనకు లేదా? ఎందుకిట్ల? ఈ పరిస్థితికి ఎవరు కారణం? చేతకాని దద్దమ్మలు, దుర్మార్గపూరితమైన వాటర్ పాలసీ వల్లే ఈ పరిస్థితి నెలకొన్నది. చెప్తే సిగ్గుపోతది. దేశ రాజధాని ఢిల్లీలో కూడా సరైన పద్ధతిలో మంచినీళ్లు రావు. కరెంట్ ఉండదు. మిషన్ భగీరథ మన దూప తీర్చింది. కానీ, పక్కరాష్ట్రాల్లో ఏం జరుగుతున్నదో చూడండి. కర్ణాటక ఎట్లున్నదో, తమిళనాడు ఎట్లున్నదో మీకు తెలుసు. మహారాష్ట్రలో ఏం జరుగుతున్నదో తెలుసు. అనేక పట్టణాల్లో పది రోజులకోసారిగానీ నీళ్లు రావు. ఉపన్యాసాలు వింటే టీవీలు బద్దలైపోతయ్. రేకు డబ్బాలో గులకరాళ్లేసినట్టు ఒక్కటే సౌండు. ఇదంతా ఎందుకు జరుగుతున్నది? మన అవసరం మనకు తెలుసు కాబట్టి, మొండి పట్టుదలకుపోయి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టుకుని కొద్దిగ ముఖం తెలివి చేసుకున్నం. మన రైతుల ముఖం కళకళలాడున్నది. కానీ దేశంలోని చాలా ప్రాంతాల్లో నీళ్ల కోసం ఈ నాటికీ పంచాయితీలు జరుగుతున్నయ్.

**కేంద్ర అసమర్థ విధానాలతో తెలంగాణకు నష్టం**

తెలంగాణ ఏర్పడినప్పుడు 2014లో రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.5 లక్షల కోట్లుగా ఉండేది. ఇప్పుడు అది రూ. 11.5 లక్షల కోట్లకు చేరింది. మరే రాష్ట్రంలోనూ ఈ స్థాయిలో పెరగలేదు. తమిళనాడు, కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాలను దాటేసి ముందుకు పోయాం. తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ వృద్ధి, సగటు విద్యుత్తు వినియోగం, తాగునీరు, నల్లాల ద్వారా నీటి వినియోగంలో ఇలా అనేక రంగాల్లో దశాబ్దాల కిత్రం ఏర్పడిన రాష్ట్రాల కన్నా మనం ముందున్నాం. కానీ, మీలో ఒకడిగా.. భారతగడ్డ మీద పుట్టిన బిడ్డగా.. బాధ్యతగల రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చెప్తున్నాను. ప్రజలు వాస్తవాలను తెలుసుకోవాలి. 8 ఏండ్ల క్రితం ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. అదే టైమ్‌లో మనం తెలంగాణలో అధికారంలోకి వచ్చినం. మన జీఎస్‌డీపీని రూ. 11.5 లక్షల కోట్లకు పెంచుకున్నాం. మనకంటే మెరుగ్గా కాకపోయినా.. తెలంగాణ పనిచేసిన స్థాయిలో కేంద్రం పనిచేసినా రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.14.5 లక్షల కోట్లుండాలె. కానీ కేంద్రప్రభుత్వ అసమర్థ, దుర్మార్గపూరిత విధానాల వల్ల ఒక్క తెలంగాణ రాష్ట్రమే 3 లక్షల కోట్లు నష్టపోయింది. ఇదే మాటను అసెంబ్లీలో చెప్పిన. ఒక్క తెలంగాణే రూ. 3 లక్షల కోట్లు నష్టపోతే దేశమంతా ఎంత నష్టపోయింది?

ఎనిమిదేండ్ల క్రితం తెలంగాణలో ప్రజల బతుకులెట్ల ఉండేవి. ఈ రోజున ఎట్ల బతుకుతున్నరు. అప్పట్లో తెలంగాణలో పల్లెలెలా ఉండేవి. ఇప్పుడెట్ల ఉన్నయ్. అన్నింటిలో ఎనిమిదేండ్ల క్రితం తెలంగాణతో పోలిస్తే.. అసలు పొంతనే లేదు. తెలంగాణ వచ్చినప్పుడు మన తలసరి ఆదాయం రూ.87 వేలు. ప్రస్తుతం అది రూ.2.75 లక్షలు. జీఎస్‌డీపీ రూ.5 లక్షల కోట్ల నుంచి ఈరోజు రూ.13 లక్షల కోట్లకు ఎగబాకింది. దేశంలోనే తలసరి విద్యుత్తు వినియోగంలో నంబర్‌వన్ స్టేట్ తెలంగాణ. కొత్తగూడెంలోనే కాదు రాష్ట్రంలోని 33 జిల్లాకేంద్రాల్లో సమీకృత పరిపాలన కేంద్రాలు, 33 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసుకుంటు న్నం. అద్భుతమైన కార్యకలాపాలు నిర్వహించుకుంటూ ముందుకెళుతున్నాం. అందులో భాగంగానే కొత్తగూడెంలోనూ మెడికల్ కాలేజీ వచ్చింది. మీ పల్లెల్లో, తండాల్లో, మున్సిపాలిటీల్లో ఎన్ని సంక్షేమ పథకాలు ఉన్నాయో మీకే తెలుసు. ప్రజలు అడగకుండా, డిమాండ్లు లేకుండా, ఎవరూ ధర్నా చేయకుండానే అనేక కొత్త కొత్త కార్యక్రమాలు చేపట్టినం. అందరినీ కడుపులో పెట్టుకుని చూసుకుంటున్నం. కుల, మత, వర్గాలతో సంబంధం లేకుండా అన్నివర్గాల సంక్షేమాన్ని, సర్వజన హితాన్ని కాంక్షిం చి కార్యక్రమాలు తీసుకొచ్చినం. భద్రాద్రి జిల్లాలో గోదావరి అవతల ఉన్న ఒక మారుమూల గ్రామంలో త్రీఫేజ్ పవర్ లేదు. అక్కడ కూడా కావాలని ఓ మిత్రుడు అడిగిండు. ఎం త ఖర్చయినా పర్వాలేదని, వెంటనే పనులు ప్రారంభించాలని మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్‌కుమార్‌ను ఆదేశించాను. ఇలా.. మారుమూల పల్లెల్లోనూ త్రీఫేజ్ కరెంటు ఇస్తున్నం.

ప్రజలను విడదీసి, చీల్చి, మతచిచ్చు పెట్టి, కులాల కుంపట్లు పెట్టి ద్వేషం రగిలిస్తే.. చివరికి ఎవరిని దహించి వేస్తాయి? జాతి జీవనాడి కలుషితం కాదా? దేశం అశాంతికి లోనైతే, అందరం తాలిబాన్లలాగా తయారైతే పెట్టుబడులు వస్తాయా? ఉద్యోగాలు వస్తాయా? ఉన్న పరిశ్రమలు నిలబడి ఉంటయా? అశాంతి చోటు చేసుకుంటే కర్ఫ్యూలు, లాఠీచార్జ్‌లు, ఫైరింగ్ లాంటి వాతావరణం ఏర్పడితే ఏమైతది? సమాజం ఎంత భ్రష్టుపట్టి పోతది?

**సముద్రాన్ని తలపించేలా సీతమ్మ ఆనకట్ట**

తెలంగాణ ఉద్యమ నినాదమైన నీళ్లు, నిధులు, నియామకాలను.. ఒక్కొక్కటిగా అన్నీ సాధించుకుంటున్నాం. అందులో భాగంగానే సీతారామ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టుకున్నాం. పనులు వేగంగా జరుగుతున్నయి. సీతారామ పూర్తయితే.. నాగార్జునసాగర్ ఆయకట్టుతోపాటు కృష్ణా ప్రాంతంలో కరువు వచ్చి నీళ్లు రాకపోయినా ఇబ్బందేం ఉండదు. ఉమ్మ డి ఖమ్మంజిల్లా యావత్తు సస్యశ్యామలంగా మారుతుంది. అదేవిధంగా భద్రాద్రి దేవాలయానికి సమీపంలోనే సీతమ్మ ఆనకట్ట నిర్మిస్తున్నాం. అది 35 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో సముద్రాన్ని తలపించేలా ఉంటుంది. మంచినీళ్ల కోసం మిషన్ భగీరథ తీసుకొచ్చి ప్రతి గ్రామానికి, తండాకు, కోయగూడేనికి సురక్షిత నీరు అందించే చర్యలు చేపట్టినం. ఇదంతా మీ కండ్లముందు కనిపిస్తూనే ఉన్నది. కల్యాణ లక్ష్మితో ఎంతోమంది పేద పిల్లల ఇండ్లలో వెలుగులు నింపాం. వృద్ధాప్య పింఛన్‌తో ఆసరాగా నిలుస్తున్నాం. అర్హులందరికీ రేషన్‌బియ్యం ఇస్తూ ఆకలి తీరుస్తున్నాం. పుట్టిన పసిపాప నుంచి కాటికి కాలుచాచిన వారి వరకు ఏదో ఒక రకమైన ప్రభుత్వ సహాయం అందిస్తూనే ఉన్నాం. సీఎంఆర్‌ఎఫ్ కింద ఎమ్మెల్యే ద్వారా అనేకమందిని ఆదుకుంటున్నాం. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో జరిగిన ముఖ్యమంత్రి సభల్లో పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఆర్‌అండ్‌బీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఎంపీలు నామా నాగేశ్వర్‌రావు, వద్దిరాజు రవిచంద్ర, మాలోత్ కవిత, పసునూరి దయాకర్, ప్రభుత్వ విప్‌లు బాల సుమన్, రేగా కాంతారావు, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, బండా ప్రకాశ్, తాతా మధు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు బానోతు శంకర్‌నాయక్, డీఎస్ రెడ్యానాయక్, బానోత్ హరిప్రియ, టీ రాజయ్య, చల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, నన్నపునేని నరేందర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, రాములు నాయక్, జడ్పీ చైర్‌పర్సన్లు అంగోత్ బిందు, గండ్ర జ్యోతి, కోరం కనకయ్య, సీఎంవో అదనపు కార్యదర్శి స్మితా సబర్వాల్, మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, కలెక్టర్లు శశాంక్, అనుదీప్ పాల్గొన్నారు.

## మోదీ పర్యటనలో సెక్యూరిటీ వైఫల్యం..

- మొదటి పేజి తరువాయి

ఒక వ్యక్తి మోదీ కాన్వాయ్ వద్దకు పరిగెత్తాడు. మోదీకి పూలదండ వేయదానికి ప్రయత్నించాడు. ప్రధానికి దాదాపు ఒక అడుగు దూరం వరకు వెళ్లిపోయాడు. ఆ సమయంలో మోదీ తన వాహనం ఫుట్ బోర్డుపై ఉండి ప్రజలకు అభివాదం చేస్తున్నారు. ఈ హఠాత్తు ఘటనతో ప్రధాని సెక్యూరిటీ సిబ్బంది ఉలిక్కి పడ్డారు. అయితే అతని వద్ద నుంచి మోదీ పూలదండను తీసుకుని కారు బ్యానెట్ పై ఉంచారు. మరోవైపు అతడిని భద్రతా సిబ్బంది పక్కకు తీసుకెళ్లారు.ం

## రాష్ట్రంలో ఫస్ట్ టిక్కెట్ వాళ్లకే

- మొదటి పేజి తరువాయి

నాయి బ్రాహ్మణులకు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత మిగతా 11 కులాల వారికి టిక్కెట్ ఇస్తామని చెప్పారు. ఖమ్మం సభ కన్నా నిజామాబాద్ మీటింగ్ విజయవంతమవుతుందని కాసాని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని చెప్పారు. సంక్రాంతిలోపు కొత్త కమిటీ వేస్తామన్న ఆయన.. ఇతర పార్టీల నాయకులు తమతో టచ్ లో ఉన్నారని చెప్పారు.

## ఇంద్ర భవనంలా కలెక్టరేట్లు

- మొదటి పేజి తరువాయి

నమ్మకం ఉన్నది. ప్రభుత్వం ఉద్యోగులకు అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించింది. ఒకప్పుడు రాష్ట్ర బడ్జెట్ రూ.63 వేల కోట్లు ఉండేది. ప్రస్తుతం రూ.1.80 లక్షల కోట్లకు చేరింది. ఈ నిధులతో రాష్ట్రం మొత్తం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నది. త్వరలో కంటి వెలుగు రెండో విడత ప్రారంభించబోతున్నాం. అధికారులంతా కష్టపడి చిత్తశుద్ధితో పని చేసి మంచి ఫలితాలు వచ్చే విధంగా కృషి చేద్దాం.

## వర్చువల్‌గా 'వందేభారత్' ప్రారంభం

- మొదటి పేజి తరువాయి

తయారైన చెన్నై కోచ్ ఫ్యాక్టరీ నుంచి ట్రయల్ రన్‌లో భాగంగా వైజాగ్‌కు చేరుకుంటున్న సమయంలో కంచెరపాలెం రామ్మూర్తి పంతులు గేట్ వద్ద రాళ్లతో దాడి చేశారు. దీంతో 11, 14వ కోచ్‌ల అద్దాలు పగిలాయి. రైల్వే, స్థానిక పోలీసులు ముగ్గురు నిందితులను గుర్తించారు. శంకర్, దిలీప్, చందు అనే ముగ్గురిని అదుపులోకి తీసుకొని, విచారిస్తున్నారు. కాగా, ధ్వంసమైన అద్దాల స్థానంలో రైల్వే సిబ్బంది గురువారం మరమ్మతులను చేసి కొత్త అద్దాలను అమర్చారు.

# తెలంగాణ బిజినెస్ ఫ్రెండ్లీ

- మొదటి పేజి తరువాయి

భేటీ అయ్యారు. టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో టాటా కార్పొరేట్ కేంద్ర కార్యాలయం– బాంబే హౌస్‌లో సమావేశమై వివిధ వ్యాపార వాణిజ్య అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణలో టాటా గ్రూప్ కార్యకలాపాలు కొనసాగుతున్న తీరుపై చంద్రశేఖరన్ పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. మంత్రి కేటీఆర్‌మాట్లాడుతూ.. ప్రగతిశీల విధానాలతో పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టిస్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని కోరారు.

రాష్ట్రంలో జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అత్యుత్తమ పారిశ్రామిక విధానాలను వివరించారు. ఆయా రంగాలవారీగా టాటా గ్రూప్ కార్యకలాపాలను మరింతగా విస్తరించేందుకు ఉన్న అవకాశాలను వివరించి, మరిన్ని పెట్టుబడులు పెట్టాలని కోరారు. వ్యాపార విస్తరణ ప్రణాళికలో తెలంగాణకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రశేఖరన్‌కు విన్నవించారు. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగంలో హైదరాబాద్ కేంద్రంగా టాటా గ్రూప్ అద్భుతమైన ప్రగతి సాధిస్తున్నదని ప్రశంసిస్తూ, టీసీఎస్ కార్యకలాపాలను వరంగల్‌కు విస్తరించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో భారీ ప్రణాళికలతో ముందుకు పోతున్న టాటా గ్రూప్‌నకు తెలంగాణ అనుకూలమని వెల్లడించారు. విమానయాన రంగంలో భాగంగా హైదరాబాద్‌లో ఒక ఎమ్మార్వో (మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్)కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

**జేఎస్‌డబ్ల్యూ ఎండీతో భేటీ**

మరో ప్రముఖ పారిశ్రామిక సంస్థ జేఎస్‌డబ్ల్యూ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్ జిందాల్‌తో ఆ సంస్థ కేంద్ర కార్యాలయంలో మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. జేఎస్‌డబ్ల్యూ సంస్థకు స్టీల్, సిమెంట్ వంటి రంగాల్లో ఉన్న అనుభవం దృష్ట్యా ఆ రంగంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని జిందాల్‌ను కోరారు. తెలంగాణ ఏర్పడినప్పుడు బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు కేంద్రం ముందుకు వచ్చిందని, అకడ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు సెయిల్ సంసిద్ధత వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. బయ్యారంతో పాటు పకనే ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో ఇనుప ఖనిజం నిల్వలను దృష్టిలో ఉంచుకొని అకడ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు అవకాశం ఉన్నదని వివరించారు. జేఎస్‌డబ్ల్యూ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకువస్తే, అన్ని సహాయ సహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు. విద్య, క్రీడారంగం వంటి ఇతర రంగాల్లోనూ పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు.

**హెచ్‌యూఎల్ ఎండీతో చర్చలు**

హిందుస్థాన్ యూనిలివర్ లిమిటెడ్ (హెచ్‌యూఎల్) మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్ మెహతాతో సమావేశమైన కేటీఆర్, తెలంగాణలో ఎఫ్‌ఎంసీజీ రంగంలో ఉన్న పెట్టుబడి అవకాశాలను వివరించారు. రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయంతో పాటు అనేక ఇతర ఆర్థిక సూచీలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, ఆయా రంగాల్లో ప్రజల కొనుగోలు శక్తి పెరిగిన నేపథ్యంలో తెలంగాణను పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకునేందుకు ఇదే సరైన అవకాశమని తెలిపారు. ఈ రంగంలో ఇతర సంస్థలు పెద్ద ఎత్తున కార్యకలాపాలు నిర్వహిస్తున్న విషయాన్ని కూడా ప్రస్తావించారు. పామాయిల్ ఉత్పత్తి కోసం ఒక బృహత్తర లక్ష్యాన్ని ఎంచుకున్న తెలంగాణ ప్రభుత్వం, ఆ దిశగా రైతులను చైతన్యపరిచి ప్రోత్సహిస్తున్నదని చెప్పారు. వంట నూనెల ఉత్పత్తి కోసం హిందుస్థాన్ యూనిలివర్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని అన్నారు. ఆర్పీజీ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ అనంత్ గోయెంకాతోనూ మంత్రి కేటీఆర్ సమావేశమై, రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలు, రాష్ట్ర ప్రగతిపై చర్చించారు.

**తెలంగాణ ప్రగతి భేష్: జిందాల్**

జేఎస్‌డబ్ల్యూ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్ జిందాల్ తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతిని ప్రశంసించారు. మంత్రి కేటీఆర్‌తో చర్చల సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పాలసీల గురించి తమకు అవగాహన ఉన్నదని చెప్పారు.

## బీజేపీ,బీఆర్ఎస్ ముక్త్ తెలంగాణ కావాలి

- మొదటి పేజి తరువాయి

తెలంగాణకు నీళ్ళు, నిధులు, నియామకాల్లో అన్యాయం జరుగుతోందని చెప్పారు. రాష్ట్రం ఏర్పడి ఎనిమిదేండ్లు గడుస్తున్నా.. విభజన హామీల ఊసెత్తడం లేదన్నారు. నీటి వాటాపై మాట్లాడడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ చేసింది దొంగ దీక్ష కాబట్టే నోరు విప్పడం లేదా? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల పోరాటాన్ని ఆసరాగా చేసుకొని ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన సీఎం కేసీఆర్ ..అందిన కాడికి రాష్ట్రాన్ని దోచుకున్నారని షర్మిల ఆరోపించారు. తెలంగాణను అడుగడుగునా కొల్లగొట్టారని మండిపడ్డారు. ఇన్నాళ్లు బీజేపీకి వంత పాడిన కేసీఆర్.. తెలంగాణ సంపదను దోచుకున్నాడని....ఇప్పుడు అదే బీజేపీని తిట్టినట్లు చేసి.. దేశాన్ని కూడా దోచుకుందామని కుట్ర చేస్తున్నారని తెలిపారు. స్వార్థ రాజకీయాలకు తెలంగాణ ప్రజలు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముక్త్ భారత్ కావాలి ముక్త్ తెలంగాణ కావాలని షర్మిల పిలుపునిచ్చారు.

## పేదల రాజ్యం కోసమే మా పోరాటం

- మొదటి పేజి తరువాయి

డబుల్ బెడ్ రూం ఇయ్యని కేసీఆర్.. తన కోసం 100 రూముల ప్రగతిభవన్ కట్టుకున్నాడని మండిపడ్డారు. కొల్లపూర్?లో ఎల్లేని సుధాకర్ రావు పాదయాత్ర ముగింపు సభలో ఆయన పాల్గొన్నారు. కేసీఆర్ ఎన్నికలొచ్చినప్పుడు మాత్రమే ప్రజల దగ్గరికి వస్తాడని బండి సంజయ్ విమర్శించారు. పేదోళ్ల రాజ్యం కోసమే తమ పోరాటమన్నారు. బీజేపీ ప్రభుత్వం వస్తే ప్రజాసమస్యలన్నింటిని పరిష్కరిస్తామని చెప్పారు. బీజేపీ కార్యకర్తలు పెట్టే టెన్షన్ తట్టుకోలేక కేసీఆర్ ఫుల్ తాగుతున్నాడని ఆరోపించారు. ప్రజలు రెండుసార్లు బీఆర్ఎస్?కు ఓట్లేసి మోసపోయారని.. మరోసారి మోసపోవద్దని సూచించారు.

# కంటి వెలుగు శిబిరాలు





- సూర్యాపేట జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ తో వీడియో కాన్ఫరెన్స్
- తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లాలలో 2వ విడత కంటి వెలుగు శిబిరాల ను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కలెక్టర్ లను ఆదేశించారు.గురువారం మంత్రి హరీష్ రావు, వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వి, కమిషనర్ శ్వేత లతో కలిసి కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన చర్యల పై అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుంచి జిల్లా కలెక్టర్ ఈ సమీక్ష లో పాల్గొన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని, ఇది చాలా సున్నితమైన కార్యక్రమమని, దీనిని పకడ్బందీగా అమలు చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ చిన్న పొరపాటు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఈ కార్యక్రమాన్ని 100% విజయవంతం చేయాలని మంత్రి కోరారు. కంటి వెలుగు క్యాంపులు విజయవంతం అయ్యేందుకు పంచాయతీ కార్యదర్శుల, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆర్.పి లు, వి.ఒ.ఏలను భాగస్వామ్యం చేయాలని, క్యాంపు నిర్వహణ ముందస్తు సమాచారం ప్రజలకు తెలియజేసి భారీ సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.జిల్లాలో క్యాంపులు, నిర్వహణకు స్థానిక సంస్థల అధికారులకు విధులు నిర్దేశిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, జిల్లాలో ఉన్న కంటి వెలుగు బృందాలతో కలెక్టర్ ఇంట్రాక్ట్ కావాలని మంత్రి సూచించారు. ప్రతి గ్రామ సంఘాలను భాగస్వామ్యం చెస్తూ పూర్తి స్థాయిలో వృద్ధులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

ప్రతి వైద్య బృందానికి క్యాంపు నిర్వహణ కోసం అవసరమైన సామాగ్రి, మందులు, కళ్ళద్దాలు అందించేలా చర్యలు తీసుకోవాలని, మండల స్థాయిలో, మున్సిపల్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి షెడ్యూల్ ప్రజలకు తెలియజేయాలని, ప్రజలకు కంటి వెలుగు ఆహ్వాన పత్రికలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.జిల్లాలో ఉన్న రేషన్ షాపుల వద్ద కంటి వెలుగు శిబిరాల సమాచారం తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, పట్టణాలలో ముఖ్యమైన కూడళ్ళలో హోర్డింగులు ఏర్పాటు చేయాలని అన్నారు.

గ్రామాల్లో క్యాంపుల నిర్వహణ కంటే ముందుగా సంబంధిత ఆశా,ఎఎన్ఎం లు పర్యటించి షెడ్యూల్ వివరాలు తెలియజేస్తూ కంటి వెలుగు పై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఎంపిఒ, ఎంపిడిఓ లు, తహసిల్దార్ లు, మండల ప్రత్యేక అధికారి ప్రతి రోజూ వారి పరిధిలో గల క్యాంపులను తనిఖీ చేయాలని, జిల్లా స్థాయిలో డిఎంహెచ్ఓ, ఇతర ప్రోగ్రాం అధికారులు విస్తృతంగా పర్యటిస్తూ క్యాంపుల నిర్వహణను తనిఖీ చేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు వారి పర్యటనల సమయంలో కంటి వెలుగు క్యాంపులను రెగ్యులర్ గా తనీఖీ చేయాలని మంత్రి కోరారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ మాట్లాడుతూ జిల్లాలో 53 బృందాల ద్వారా కంటి వెలుగు నిర్వహిస్తున్నామని, అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉందని, ట్యాబులను సాఫ్ట్ వేర్ తో సిద్ధం చేసామని, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటచలం, జిల్లా పంచాయతి అధికారి యాదయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలు కలిసిన ఆర్యవైశ్య సభ్యుడు.



పిట్లం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డులో గౌరవనీయులు పెద్దలు ప్యానల్ స్పీకర్ జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే గారిని పిట్లం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య పట్టణ సలహాదారుడు గంగ విశ్వనాథ్ గుప్తా మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 26న తన కూతురు వివాహానికి రావలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఎంపీపీ కవిత విజయ్ పెద్ద కొడపగల్ ఎంపీపీ ప్రతాపరెడ్డి, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసవి రమేష్, ఎక్స్ వైస్ ఎంపీపీ నరస గౌడ్ మహిపాల్ రెడ్డి మరియు ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, కోశాధికారి ఉప్పు విట్టల్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## డోర్నకల్ సెయింట్ ఆగ్నెస్ హై స్కూల్ సంక్రాంతి సంబరాలు..



డోర్నకల్ మండల కేంద్రంలో సెయింట్ ఆగ్నెస్ హై స్కూల్ కరస్పాండెంట్ ఆంటోనీ ప్రిన్సిపాల్ హెలెన్ రాణి ఆధ్వర్యంలో గురువారం సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్కూల్ వాతావరణంలో మహిళలు విద్యార్థినులతో ముగ్గుల పోటీలు నిర్వహించారు రకరకాల ముగ్గులు వేసి రంగులు అద్దడం జరిగింది, ఈ ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గులు పోటీలు నిర్వహిస్తున్న సెయింట్ ఆగ్నెస్ హై స్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు. విద్యార్థులతో గాలిపటాలు ఎగిరించడం తో స్కూల్ ఆవరణ మొత్తం పండుగ వాతావరనాన్ని సంతరించుకుంది. స్కూల్ విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు కూడా పండగ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్లు విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

## స్వామి వివేకానంద మార్గంలో నడవాలి

- స్వామి వివేకానంద మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి
- మునిసిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య కోరారు.



స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలో స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు నిర్వహించారు.

పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.

**ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.....**

భారతదేశంలో జన్మించి, ఈ కర్మభూమి ఔన్నత్యాన్ని ప్రపంచానికి సగర్వంగా చాటిచెప్పిన మహోన్నతుడు స్వామి వివేకానంద అన్నారు.

యావత్ యువతను నిత్యచైతన్య దీప్తులను చేసేందుకు వివేకానందుడు పలికిన స్ఫూర్తి వాక్యాల్లో అంతులేని కొండంత బలం ఉందన్నారు.

నేటి యువతకు దేశభక్తి, సమాజ సేవలో స్వామి వివేకానంద ఆదర్శమని అన్నారు. వివేకానంద బోధించిన అంశాలు పుస్తకాల రూపంలో ఉన్నాయని వాటిని చిన్నతనం నుంచే ప్రతి ఒక్కరూ ఆచరిస్తే వ్యక్తిగత అభివృద్ధి, సమాజ సేవ, క్రమ శిక్షణ అలవడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కన్వీనర్, యువజన సంఘం పూర్వ అధ్యక్షులు వజినపల్లి అనిల్ కుమార్, ప్రతినిధులు కుర్ర శ్రీనివాస్, తంగెళ్ళపల్లి వెంకటేశ్వర్లు , ఇమ్మడి రాంబాబు, తేరాల సోమన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ,కౌన్సిలర్లు ఎన్నమనేని శ్రీనివాసరావు, కొలుపుల శంకర్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ , ప్రధాన కార్యదర్శి బోనగిరి శంకర్, గాంధీ నాయక్, జై సింగ్, శివకుమార్, కర్నే నాగరాజు, దారం కుమారస్వామి, సంఘ బాధ్యులు బుద్ధ శేఖర్ ,ప్రొద్దుటూరు రుద్రదేవ్, దీకొండ శ్రీనివాస్, జంజిరాల యాకయ్య, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు మచ్చ సోమయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షులు వన్నాల సాగర్, సిరికొండ విక్రమ్, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నలంద పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు




తొర్రూరు పట్టణం లోని శ్రీ నలంద పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలు అంబరాన్నంటాయి. ఈసందర్భంగా విద్యార్థులు హరిదాసు వేశధారణలు, నృత్య ప్రదర్శన లు, కోలాటాలతో అలరించారు. వివిధ రంగులతో రంగవల్లులు వేసి కనువిందు చేశారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి. రవీందర్ మాట్లాడుతూ...పిల్లలకు పండుగ విశిష్టతపై అవగాహన కల్పించేందుకే ముందస్తు వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు.ముందస్తుగా విద్యార్థిని విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ వేడుకల్లో సంస్థ అధినేత మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, మేనేజర్ చేతన్, రాంకీ, మహేష్, యాకన్న, అశ్విని, శ్వేతా రెడ్డి, యాకన్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీమ్స్ 2022 పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు

- శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ రాధాకృష్ణ



**ఎల్బీనగర్ :** ఎల్బీనగర్ మనసురాబాద్ డివిజన్ పరిధిలోని ఎంఈ రెడ్డి గార్డెన్స్ లో శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో గురువారం నాడు శ్రీ సాయితీ ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుమీద ఏర్పాటుచేసిన బీమ్స్ 2022 పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ రాధాకృష్ణ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులకు పోటీ పరీక్షల పై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ భీమ్స్ పోటీ పరీక్షలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి మెడల్స్ ,క్యాష్ ప్రైస్ అందజేశామని తెలిపారు. ఈ పోటీ పరీక్షలు నిర్వహించడం వల్ల పిల్లల్లో మానసిక సామర్థ్యం పెరుగుతుందని భవిష్యత్తులో ఏదైనా సాధించగలననే నమ్మకం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఝాన్సీ రాధాకృష్ణ, శేషారావు, జోనల్ సుధీర్, డీన్ ఫణిశ్రీ, వివిధ బ్రాంచీల విద్యార్థులు, ఉపాధ్యాయురాలు, సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 2వ విడుత కంటివెలుగు కార్యక్రమం



అడ్డగూడూరు మండల కేంద్రంలో ఈరోజు ఎంపిడివో కార్యాలయంలో కంటివెలుగు 2వ విడుత 2023 కార్యక్రమం గురించి సమావేశం నిర్వహించడం ఈసమావేశంలో అడ్డగూడూరు మండల యంపిపి దర్శనాల అంజయ్య జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య ఎంపిడివో చంద్రమౌళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవి అన్ని గ్రామాల సర్పంచ్లు కార్యదర్శులు ఏఎన్ఎంలు ఆశ వర్కల్లు అడ్డగూడూరు మండల ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు తెలంగాణ ప్రభుత్వం ప్రతష్ఠాత్మకంగా తలపెట్టిన 2వ విడుత కంటివెలుగు 2023 కార్యక్రమం భారత దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని ప్రజలు అంధత్వనికి గురైన అన్ని ప్రాంతాల ప్రజల కోసం వారు ఎక్కడ నివసిస్తున్న ఏమి చేస్తున్న ఏ కంటి సమస్య ఉన్న వారైనా నివారణ చర్యలు మార్గాలను అత్యూనతా నాణ్యత కలిగిన వైద్యం ప్రజలకోసం ప్రజల దగ్గరికీ కంటివెలుగు శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈకార్యక్రమంలో ప్రతి గ్రామంలో నిర్వహించే సమయాలలో అందరూ అందుబాటులో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## క్యాలెండరును ఆవిష్కరించిన హయత్ నగర్ ఇన్స్పెక్టర్ హెచ్. వెంకటేశ్వర్లు



**ఎల్బీనగర్ :** అన్యాయాలను అక్రమాలను వెలికి తీసుకు నిజాన్ని నిర్భయంగా రాస్తున్న న్యూస్ ఇండియా తెలుగు దినపత్రిక చేస్తున్న కృషి వెలకట్టలేనిది సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులతో సంప్రదించి సమస్యలను పరిష్కారం చేసుకోవాలని పలు అభివృద్ధి కార్యక్రమాలతో కూడిన సమాచారంతో రూపొందించిన నూతన క్యాలెండర్ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ఆవిష్కరించడం చాలా ఆనందదాయకమని హయత్ నగర్ ఇన్స్పెక్టర్ హెచ్.వెంకటేశ్వర్లు తెలిపారు.

## పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకై సీఎంకు వినతి



తొర్రూరు లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కు జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ వినతి పత్రం సమర్పించారు. జిల్లా కేంద్రంలో చేపట్టిన సమీకృత కలెక్టర్ కార్యాలయ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం సీఎంకు జెడ్పి ఫ్లోర్ లీడర్ వినతిపత్రం సమర్పించారు.దానికి సీఎం సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాస్ తెలిపారు. సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రి దయాకర్ రావు నాయకత్వంలో తొర్రూరు మండలం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని శ్రీనివాస్ తెలిపారు.

విద్యా కేంద్రంగా తొర్రూరు ప్రాంతం విరాజిల్లుతోందని, ఇంటర్, డిగ్రీ, పీజీ, పలు వృత్తి విద్యలు చదివేందుకు నిత్యం 20 వేలమంది వస్తున్నారని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల పట్టణంలో అందుబాటులో లేకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తే తొర్రూరు ప్రజలు సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్ రావు కు రుణ పడి ఉంటారని సంతోషం వ్యక్తం చేశారు.

## కౌన్సిలర్ రోజా కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



తొర్రూరు పట్టణ మున్సిపాలిటీ 2వ కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్ అత్త తూనం కమలమ్మ (97) అనారోగ్యంతో మృతి చెందారు.దీంతో గురువారం కౌన్సిలర్ రోజా ప్రభుదాస్ కుటుంబాన్ని టిపిసిసి మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు సందర్శించి మృతదేహానికి పూలమాలవేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలమ్మ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.ఆమె ఆశయ సాధన కోసం కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ యువ నాయకుడు తూనం శ్రావణ్ కుమార్,కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెవిటి సధాకర్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కందాడి అచ్చిరెడ్డి,చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, కోటగిరి సుదర్శన్,తాళ్లపెల్లి బిక్షం గౌడ్,నల్లమాస సమ్మయ్య, బిసి సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్ గౌడ్, నాయకులు రాయిపల్లి రాజు, వీరమనేని రాజు,తూర్పాటి రాంబాబు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
శుక్రవారం | మేడ్చల్
13 జనవరి 2023
www.subhatelangana.in



## పయ్యావుల ప్రవీణ్ యాదవ్ ను సన్మానించిన వివేకానంద యూత్ అసోసియేషన్ -పోలేపల్లి



మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జివన్ రామ్ స్థాపించిన భారతీయ దళిత సాహిత్య అకాడమీ వారు %వీూ% ప్రతినిధి మరియు వివేకానంద యూత్ సభ్యులు పయ్యావుల ప్రవీణ్ యాదవ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి మహాత్మ జ్యోతిరావు పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డుకు ఎంపిక చేసి డిసెంబర్ నెల లో 11న ఢిల్లీ లో అవార్డు బహుకరణ చేయడాన్ని హర్షిస్తూ వివేకానంద యూత్ వారు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో సభ్యులుయూత్ అధ్యక్షులు కాగు రాజు ...ఉపాధ్యక్షులు బొల్లం సాయి... ప్రధాన కార్యదర్శి కొండ మహేష్ మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గజ్జి రాజు, ప్రోత్సాహకాలు పి. రామ్మూర్తి, పి మురళి ,ఎస్.వెంకన్న, మరియు యూత్ సభ్యులు సంతోష్,రామకృష్ణ,హరీష్ ప్రవీన్, మురళి, దిలీప్,సంతోష్, కౌశిక్, గోపీ. తదితరులు హాజరయ్యారు.....

## అమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



తొర్రూరు మండలంలోని అమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకల్లో భాగంగా గురువారం విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో వివిధ రంగులతో రంగవల్లులు వేసి కనువిందు చేశారు.అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ...పిల్లలకు పండుగ విశిష్టతపై అవగాహన కల్పించేందుకే ముందస్తు వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు.ముందస్తుగా విద్యార్థిని విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి,ఉపాధ్యాయులు మురళీకృష్ణ,శ్రీనివాస్,లక్ష్మణ్,రమేష్,వెంకటేశ్వర్లు,మహిళ టీచర్లు యాకూబీ,ధనలక్ష్మి,హేమలత మరియు జర్నలిస్టు జలకం శివకుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అరెస్టులు అప్రజ స్వామికం

- మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్న పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం
- మహబూబాద్ కేంద్రంలో జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి
- బిఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం.




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మహబాద్ పర్యటన సందర్భంగా...

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థి, యువజన ప్రజా సంఘాల నాయకులను రాత్రి నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి అక్రమంగా ఇళ్లలోకి చొరబడి అప్రజా స్వామికంగా అరెస్టు చేశారు

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తొర్రూరు డివిజన్లో ఏఐఎస్ఎఫ్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్ ను, కాంగ్రెస్ యూత్ నాయకులు కనుకుంట్ల కుమారస్వామి. అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు అదుపులోకి తీసుకోవడం అనైతిక చర్య....... నాయకులు పోలీసుల కస్టడీలో ఉంటే తప్ప కెసిఆర్ జిల్లాలోకి అడుగుపెట్టలేకపోతున్నాడంటే ప్రభుత్వ యంత్రాంగా పనితీరు ప్రజా సమస్యలు ఏ స్థాయిలో ఉన్నాయో ఒకసారి కేసీఆర్ అత్మవిమర్శ చేసుకోవాలని ఆయన విమర్శించారు.

బెశరత్ గా అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని ఇప్పటికైనా ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించి విద్యారంగ సమస్యలపై ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి ఆ సమస్యలు పరిష్కరించి ప్రజా సమస్యలపై దృష్టి సారించి పరిష్కారం చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

కృతజ్ఞతలతో
బందు మహేందర్
ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు
కనుకుట్ల కుమారస్వామ కాంగ్రెస్ యూత్ నాయకులు

## అణువణువూ నిఘా.. భద్రతకు భరోసా

సంక్రాంతి వచ్చిందంటే చాలు.. రెండు తెలుగు రాష్ట్రాల్లో పండుగ సందడి మొదలవుతుంది. చలి తీవ్రత, సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రభుత్వం కూడా సెలవులు ప్రకటిస్తుంది. దీంతో నగరాలు, పట్టణాలకు వలస వచ్చిన చాలా మంది తమ సొంతూళ్లకు వెళ్తుంటారు. ఈ క్రమంలోనే హైదరాబాద్లో ఉంటున్న వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు పండుగ సందర్భంగా ఇండ్లకు తాళాలు వేసి కుటుంబ సభ్యులతో కలిసి తమ స్వగ్రామాలకు వెళ్తుంటారు. ఈ పండుగ ప్రభావంతో జనవరి 10 నుంచి 20వ తేదీ వరకు హైదరాబాద్ నగరం దాదాపు సగానికి పైగా ఖాళీ అవుతుంది. చాలా ప్రాంతాల్లోని ఇండ్లకు తాళాలు వేసి ఉంటాయి. ఈ నేపథ్యంలో భద్రతపై దృష్టిసారించిన మూడు పోలీస్ కమిషనరేట్ల పోలీసులు గస్తీని ముమ్మరం చేశారు. పకడ్బందీగా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు కూడా స్వీయ భద్రతపై దృష్టిసారించారు. టెక్నాలజీ సహాయంతో తన నివాసాలు, సంస్థలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉంటున్నారు.

# తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ కాలమానిని ఆవిష్కరణ



మండల ప్రజా పరిషత్ కార్యాలయం అవరణలో TSCPSEU కాలమానిని పిట్లం మండల %వీ్రా% శ్రీమతి కవిత విజయ్,జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి స్థానిక సర్పంచ్ విజయలక్ష్మి శ్రీనివాస్,తహశీల్దార్ రామ్మోహన్ రావు మరియు TSCPSEU పిట్లం మండల అధ్యక్షులు రూప్ సింగ్ ప్రధాన కార్యదర్శి రమేష్ ,కోశాధికారి రామకృష్ణ ఉపాధ్యక్షులు డా॥ శివ కుమార్ ,డా ॥ రోహిత్. , మరియు పిట్లం మండల ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా నూతన సంవత్సరం కాలామానిని ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ సంఘ పిట్లం మండల అధ్యక్షులు రూప్ సింగ్ మాట్లాడుతూ నూతన పెన్షన్ పథకం ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ పథకం ను అమలు చేయాలి అని కోరారు , ఉద్యోగి కి సామాజిక భద్రత లేని ఈ విధానం సరైంది కాదని ఈ సిపిఎస్ విధానాన్ని ఇప్పటికిప్పుడు రద్దు చేస్తే ప్రభుత్వానికి ఆర్థిక భారం వుండదని అన్నారు మరియు సీపీఎస్ పథకానికి ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ గా ప్రభుత్వ సొమ్ము షేర్ మార్కెట్ కు తరలించడం ప్రభుత్వానికి ప్రయోజనం లేదని ఈ నిర్ణయం తో రెండు లక్షల ఉద్యోగులకు సామాజిక భద్రత లేదు కావున నూతన పెన్షన్ పథకం రద్దు చేయడం మంచిది అని ,ఫ్యామిలీ పెన్షన్ గ్రాడ్యూటీ ఇవ్వవడం సిపియస్ ఉద్యోగులకు కొంత ఉపశమనమే కానీ శాశ్వత పరిష్కారం కొరకు పాత పెన్షన్ విధానం పునరుద్ధరించడమే ఏకైక మార్గం అని అన్నారు ఈ కార్యక్రమం లో %ూజ్ఞూజుఖ% సంఘ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ సభ్యులు ,సంగమేశ్వర్,దేవి సింగ్ , నాగభూషణం, పోసెట్టి,నారాయణ ,రవి కుమార్,నారాయణ, మల్లికార్జున్,రాజశేఖర్ , కృష్ణం రాజు,గణపతి,కల్పన సంధ్యారాణి, సునీత యశోద,సేవంత .
తదితరులు పాల్గొన్నారు

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పూలమాలతో ఆవిష్కరణ

**రాజ్యసభ సభ్యుడు బడుగు లింగయ్య యాదవ్ మరియు సూర్యాపేట జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్**




సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జాతీయ యువజన దినోత్సవం సంధర్భంగా సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో నందు ఉన్న స్వామి వివేకానంద విగ్రహంను పూలమాలతో అలంకరించి స్వామి వివేకానంద జయంతి ఉత్సవంను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ , సూర్యాపేట జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ , సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణమ్మ , గ్రంధాలయ కమిటి చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ , జిల్లా యువజన మరియు క్రీడల అధికారి శ్రీ. బి. వెంకట్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి , వివేకానంద ఉత్సవ కమిటి అధ్యక్షులు అంగిరేకుల నాగార్జున మరియు ఉత్సవ కమిటీ సభ్యులు, కర్ణాకర్ ప్రభాకర్ , శ్రీధర్ , పట్టణ ప్రముఖులు, సూర్యాపేట మున్సిపల్ కౌన్సిలర్లు మరియు యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో రాజ్యసభ సభ్యులు శ్బడుగుల లింగయ్య యాదవ్ యువతని ఉద్దేశించి స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తెలియజేస్తూ మరియు స్వామి వివేకానంద జయంతి సంధర్భంగా వివేకానంద ఉత్సవ కమిటి వారు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన యువతకు బహుమతులు అందజేశారు.

## బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి



బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈఓ గుగులోతు రాము కోరారు.గురువారం డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డులోని గుడిసెలలో జీవనం సాగిస్తున్న కుటుంబాల వద్దకు,మండలంలోని ఈదులకుంట తండా,నాంచారి మదూరులో విద్యాశాఖ ఆధ్వర్యంలో బడి బయట పిల్లల గుర్తింపు సర్వే నిర్వహించారు.
ఆయా ప్రాంతాల్లో పాఠశాలలకు వెళ్ళని పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతపై సీఆర్పీలు అవగాహన కల్పించారు.
ఎంఈఓ మాట్లాడుతూ.....
విద్యకు పెద్దపీట వేస్తున్న తెలంగాణ సర్కార్ ఆ దిశగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నదన్నారు. ప్రభుత్వ చర్యలతో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు క్యూ కట్టడంతో విద్యార్థుల సంఖ్య గతేడాది కంటే ప్రస్తుత విద్యా సంవత్సరం పెరిగినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి న్యాయం చేసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టితో కృషి చేస్తున్నారన్నారు.బడి ఈడు పిల్లలు, బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి బడుల్లో చేర్పించి ఉచిత నిర్బంధ విద్యను అమలు చేసేందుకు 2023-24 విద్యా సంవత్సరానికై బడి బయటి పిల్లల సర్వేకు శ్రీకారం చుట్టిందన్నారు.6 నుంచి 14 ఏండ్లు అలాగే 15 నుంచి 19 సంవత్సరాలు కలిగి ఉండి బడికి వెళ్లని వారి గుర్తింపునకు ప్రత్యేక సర్వేను చేపట్టామన్నారు. మండల వ్యాప్తంగా ఈ నెల 3న ప్రారంభమైన సర్వే 25వ తేదీ వరకు కొనసాగనున్నదన్నారు.సర్వే వివరాలను ప్రబంధ పోర్టల్లో నమోదు చేయాల్సి ఉన్నదని, ఇందుకు క్లస్టర్ రీసోర్స్ పర్సన్స్(సీఆర్పీలు) ఆయా క్లస్టర్ కాంప్లెక్స్ పాఠశాలల పరిధిలో పక్కాగా సర్వే నిర్వహించి ఫలితం స్పష్టం చేసేలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు హై స్కూల్ హెచ్ఎం బివి.రావు, ఈదులకుంట తండా,నాంచారి మదూరు ఉపాధ్యాయురాలు ఎల్.మాధవి,నాగయ్య,సీఆర్పీ కల్పన తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద స్వామి 160 జయంతి



- **సంస్కృతిక నృత్యాలు పాటలు పోటీలకు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంస పత్రాలు**
- **సూర్యాపేట జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్**
- **సూర్యాపేట సిఐ రాజశేఖర్**

:సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా యువజోనోత్సావాలు
విద్యార్థులకు తల్లిదండ్రులు మొదటి గురువు భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచం దశదిశలా చాటిన మహనీయుడు స్వామి వివేకానంద జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ స్వామి వివేకానంద 16 వ జయంతి సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పాటల పోటీలను జిల్లా ఎస్పీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళి ఘటించారు. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచం దశదిశలా చాటిన వ్యక్తి పాశ్చాత్య ప్రపంచానికి భారతీయ వేదాంతం, ఆధ్యాత్మికత, యోగ, తత్వాలను పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు స్వామి వివేకానంద అని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో వివేకానంద 160 వ జయంతి సందర్భంగా జాతీయ యువజన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక ఆలోచనలు మరియు సరళమైన జీవన భావనల ద్వారా చిన్న వయసులోనే తన జీవితంలో ఒక దైవిక స్థితిని చేరుకున్నాడని పేర్కొన్నారు. స్వామి వివేకానంద యొక్క వాక్యాలు యువతను ప్రభావితం చేస్తాయని అన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులు మొదటి గురువని తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పిల్లల నడవడికను గమనించాలని సూచించారు. స్వామి వివేకానంద జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. యువజన దినోత్సవం సందర్భంగా రెండు రోజులపాటు నిర్వహించిన పాటలు సాంస్కృతిక నృత్యాల పోటీలకు సంబంధించి విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందించినారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. అనంతరం వ్యాసరచన పోటీలలో మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నాగభూషణం, పట్టణ సీఐ రాజశేఖర్, ఎస్ . వి డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయులు కె. డా.వి.వెంకటేశులు ఎస్సైలు శ్రీనివాస్, క్రాంతి , ఎన్ . సి.సి.కెడేట్స్, వివిధ కళాశాలల విద్యార్థిని ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవారికి వైద్యం అందించడమే లక్ష్యంగా పెట్టుకున్న ఫౌండేషన్

- **శ్రీ పగడాల కనకయ్య ఫౌండేషన్ సేవలు మరువలేనివి**
- **ప్రాణపాయ స్థితిలో ఉన్న చిన్నారికి సహాయం**
- **హాస్పిటల్ ఖర్చులకై చిన్నారి తండ్రికి 1,59,000 రూపాయలు అందివేత**
- **శ్రీ పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ ముత్తు**
- **సేవ చేయడంలో తృప్తిందన్నారు**




చింతపల్లి మండలం కుర్మెడు గొల్లపల్లి గ్రామానికి చెందిన గోరటి విజయ నరేష్ లకు గత కొన్ని రోజుల క్రితం పండంటి బిడ్డ పుట్టింది. పాప ఆరోగ్య పరిస్థితి బాగాలేదని, తల్లితండ్రులు పడుతున్న బాధను ఇతరుల ద్వారా తెలుసుకొని మానవత్వం తో వెంటనే శ్రీ పగడాల కనకయ్య ఫౌండేషన్ తరుపున చైర్మన్ పగడాల ముత్తు బిఎన్ రెడ్డి సంరక్ష హాస్పిటల్ వెళ్లి 1,59000రూపాయలను పూర్తి వైద్య ఖర్చులకు ఆస్పత్రిలో చెల్లించారు.అనంతరం చిన్నారి తండ్రి నరేష్ ప్రాణాపాయ స్థితిలో ఉన్న మా పాపకి సంజీవనిలా ఫౌండేషన్ చైర్మన్ ముత్తు ఆదుకున్నాడని అన్నారు. ముత్తుకి నా కుటుంబం రుణపడి ఉంటుందని సహాయం అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాడుగుల శిరీష మొగిలి కిషన్,ప్రవీణ్ రెడ్డి పుప్పాల పాపయ్య వైద్యులు, తదితరులున్నారు.

## గవర్నమెంట్ ప్లీడరు అంజయ్యకు శుభాకాంక్షలు తెలిపిన:- చిప్పలపల్లి మహేంద్రనాథ్




తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నియమించిన యాదాద్రి భువనగిరి జిల్లా గవర్నమెంట్ ప్లీడరు నాగారం అంజయ్యను భువనగిరి జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ హాలులో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తదనంతరం శాలువా కప్పి సన్మానించిన చిప్పలపల్లి మహేంద్రనాథ్ మాజీ మార్కెట్ చైర్మన్ మోత్కూర్ ఆయనతోపాటు రాష్ట్ర దళిత నాయకుడు బట్టు రాంచంద్రయ్య, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు బర్రె సుదర్శన్, న్యాయవాదులు యండి ఇస్మాయిల్,వారాల నర్సిరెడ్డి,అయిలయ్య,నరహరి,కలకుంట్ల జయ,బిఆర్ఎస్ నాయకులు సూరారం యాదగిరి,చిప్పలపల్లి నరేంధర్,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



పిట్లం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డులో గౌరవనీయులు పెద్దలు ప్యానల్ స్పీకర్ జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే గారిని పిట్లం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య పట్టణ సలహాదారుడు గంగ విశ్వనాథ్ గుప్తా గారు మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 26న తన కూతురు వివాహానికి రావలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఎంపీపీ కవిత విజయ్ పెద్ద కొడపగల్ ఎంపీపీ ప్రతాపరెడ్డి, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసవి రమేష్, ఎక్స్ వైస్ ఎంపీపీ నరస గౌడ్ మహిపాల్ రెడ్డి మరియు ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, కోశాధికారి ఉప్పు విట్టల్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com